# రాశి ఫలాలు

21.1.2024 నుంచి 27.1.2024 వరకు


**గుడి ఉమా మహేశ్వరశర్మ సిద్ధాంతి**
ఎం.ఎస్సీ., నిర్మల్ పంచాంగకర్త
నల్లకుంట, హైదరాబాద్. సెల్: 9885096295
ఈ మెయిల్ : nirmalsiddhanthi@yahoo.co.in




### మేషం

అనుకూల ఫలితాలు అధికంగా ఉంటాయి. ఉద్యోగులకు మంచి అవకాశాలు వస్తాయి. అధికారుల ఆదరణ పొందుతారు. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. స్థిరచరాస్తుల ద్వారా ఆదాయం సమకూరుతుంది. బంధువులతో సంతోషంగా గడుపుతారు. కోర్టు వ్యవహారాల్లో అనుకూల తీర్పు వెలువడుతుంది. శుభకార్య ప్రయత్నాలు ముందుకుసాగుతాయి. నిర్మాణ పనుల కారణంగా ఖర్చులు పెరగవచ్చు. వారాంతంలో ఒక శుభవార్త ఉత్సాహాన్ని ఇస్తుంది. ఆరోగ్యంగా ఉంటారు. శివారాధన మేలు చేస్తుంది.

### వృషభం

ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. కష్టానికి తగిన ప్రతిఫలం పొందుతారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. బంధువర్గంతో పనులు నెరవేరుతాయి. రాబడి పెరుగుతుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. గృహ నిర్మాణ రంగంలో ఉన్నవాళ్లు కొత్త పనులు చేపట్టకుండా.. చేతిలో ఉన్నవి పూర్తి చేయడంపై దృష్టి సారించాలి. విద్యార్థులకు మంచి కాలం. కళాకారుల ప్రతిభకు తగిన అవకాశాలు లభిస్తాయి. సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించండి.

### మిథునం

ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తి చేస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆలోచనలు అమలు చేయడంలో శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అందరి సహకారం లభిస్తుంది. కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. సూర్యనమస్కారాలు చేసుకుంటే మంచిది.

### కర్కాటకం

వ్యాపారులకు అనుకూల వారం. ఉద్యోగులకు పదోన్నతి, అనుకూల స్థానచలన సూచన. కోర్టు కేసుల్లో తాత్కాలిక ఊరట లభిస్తుంది. ప్రయాణాల ద్వారా పనులు నెరవేరుతాయి. రావాల్సిన డబ్బు ఆలస్యంగా చేతికి అందుతుంది. ముఖ్యమైన విషయాల్లో ఆర్థిక లోటు ఉండొచ్చు. ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. వారాంతంలో ఒక శుభవార్త ఉత్సాహాన్ని కలిగిస్తుంది. వివాహాది ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించండి.

### సింహం

ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారులతో సత్సంబంధాలు పెరుగుతాయి. ఉత్సాహంతో పనులు చేస్తారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కళాకారులకు కొత్త అవకాశాలు వస్తాయి. తీర్థయాత్రలు చేపడతారు. విద్యార్థులకు మంచి సమయం. విదేశీ విద్య యత్నాలు ముందుకుసాగుతాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారు. శివారాధన శుభప్రదం.

### కన్య

తలపెట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఉద్యోగులకు మిశ్రమ కాలం. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. శుభకార్య ప్రయత్నాలు ముందుకుసాగుతాయి. ఆర్థికంగా కలిసి వస్తుంది. భూ తగాదాలు పరిష్కారం అవుతాయి. వ్యాపార భాగస్వాముల మధ్య అవగాహన పెరుగుతుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందుతారు. అదృష్టం కలిసి వస్తుంది. బంధుమిత్రులతో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా ఉండండి. దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించండి.

### తుల

మంచి అవకాశాలు వస్తాయి. సమయస్ఫూర్తితో స్పందిస్తారు. శ్రమ పెరగవచ్చు. బంధుమిత్రులతో కొన్ని పనులు నెరవేరుతాయి. ఆర్థిక విషయాలలో జాగ్రత్త అవసరం. ఓపికతో పనులను పూర్తిచేయాల్సి వస్తుంది. వ్యాపారంలో పురోగతి ఉంటుంది. లావాదేవీలు లాభదాయకం. కోర్టు సమస్యలు తీరుతాయి. ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. రావలసిన డబ్బు చేతికి అందడంలో ఆలస్యం జరుగుతుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. దత్తాత్రేయస్వామి ఆరాధన చేసుకోండి.

### వృశ్చికం

శుభకార్యాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం లభిస్తుంది. ప్రయాణాలు కలిసివస్తాయి. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. కొత్త వాహనం కొనుగోలు చేస్తారు. పనులపై శ్రద్ధ నిలుపుతారు. నలుగురికి సాయపడతారు. మంచి ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. న్యాయపరమైన ఆటంకాలను అధిగమిస్తారు. సత్ఫలితాలు పొందుతారు. ఆరోగ్యంతో ఉంటారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. వేంకటేశ్వర ఆలయాన్ని సందర్శించండి.

### ధనుస్సు

ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆస్తుల మూలంగా రాబడి పెరుగుతుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు సఫలం అవుతాయి. పనిలో బాధ్యతలు పెరుగుతాయి. వృథా ఖర్చులు ఉండవచ్చు. దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. అలసట లేకుండా పనులు చేస్తారు. భూ వ్యవహారాలు లాభిస్తాయి. వాహనం కొనుగోలు చేస్తారు. కుటుంబసభ్యులతో సంతోషంగా ఉంటారు. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. పలుకుబడితో పనులు నెరవేరుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. సూర్యారాధనతో మేలు కలుగుతుంది.

### మకరం

కొత్త ఉద్యోగంలో చేరతారు. ఉత్సాహంతో పనులు చేస్తారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఆలోచించి పనులు చేపడతారు. చాలాకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. వివాదాలు రాకుండా చూసుకోవడం మంచిది. భూ లావాదేవీల్లో కాలయాపన ఉంటుంది. ఓపికతో సమస్యలను పరిష్కరించుకోవడం మంచిది. శుభకార్యాలకు హాజరవుతారు. ఆరోగ్యంగా ఉంటారు. హనుమత్ ఆరాధన శుభప్రదం.

### కుంభం

ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. పనితనానికి గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు మంచి సమయం. ప్రయాణాలు అనుకూలిస్తాయి. బంధుమిత్రులు, అన్నదమ్ముల సహకారం లభిస్తుంది. భూమి కొనుగోలు చేస్తారు. వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. మంచి అవకాశాలు వస్తాయి. కుటుంబసభ్యులతో సంతోషంగా ఉంటారు. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంగా ఉంటారు. శివారాధన వల్ల మేలు కలుగుతుంది.

### మీనం

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. ఖర్చుల నియంత్రణ అవసరం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. సాహిత్య సభలకు హాజరవుతారు. సమాజంలో మంచి వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంట్లో శుభకార్య ప్రయత్నాలు కొనసాగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించండి.